
చీకటిపై యుద్ధం
రచన:
డాక్టర్ కోటి కాపుగంటి

# 1. అనుకోనిది జరగడమే జీవితం

అనుకున్నామా...? ఇలా... నాలుగు గోడల మధ్య జీవితం గడపాలని...!
ఊహించామా...? కరోనా అనే ఓ కనిపించని వైరస్‌తో ... యుద్ధం చెయ్యాలని...!




అభివృద్ధి పేరుతో...
అడవులు నరికేసాం...
ఇంధనాల పేరుతో...
భూమిని తవ్వేశాం...
ఆధునీకరణ వంకతో...
ఫ్యాక్టరీలు నిర్మించాం...
వాహనాల పేరుతో...
కాలుష్యాన్ని వెదజల్లాం...
ఇంకా...
మూగజీవుల గొంతు కోసాం.
చిన్న పక్షుల ఉసురు తీసాం.
వీటన్నిటి పరంపర...
ప్రకృతి కన్నెర్రచేసింది...
మృత్యువు కరాళ నృత్యం చేసింది.
కరోనా ...
విలయ తాండవం చేసింది.
ప్రపంచానికి కొత్త పాఠాలు నేర్పింది.
మనుష్యులను మరమ్మత్తు చేసింది.
మానవత్వాన్ని వెలికి తీసి చిగురించేలా... చేసింది
మొత్తానికి...
మనుషులు...ఆలోచించడం నేర్చుకున్నారు.

# 7. దేవుడిని గుర్తుచేసిన కరోనా




కరోనా కులం చూడదు.

చంపేటప్పుడు మతం అడగదు.

కరోనాకి కేస్ట్ ఫీలింగ్ లేదు.

పేదాగొప్ప తేడా కూడా తెలీదు.

కరోనా అదృష్య రణస్థలి

దీనిని గడపలోనే...నిలబడి...ఒంటరి గానే

ఎదుర్కోవాలి.

ఈ భూమ్మీద లాక్టోబాసిల్లస్ నుండి అసిటి బ్యాక్టర్

వరకు మానవుడికి ఉపయోగ పడనివి ఏవి? లేవు.

మనసు పెట్టి ఆలోచిస్తే... ఈగలు, పాములు,

అడవి తోడేల్లు కూడా మనిషికి ఉపయోగపడేవే...!

నాదో సందేహం కరోనా

## 14. వలస వ్యధ

మన యుద్ధం కొత్తది కాదు
మన ఈ చీకటి శాశ్వతం కాదు
జీవతమంటే ఓ ప్రయాణం

ఈ ప్రయాణంలో... ఆటు పోట్లూ... ఎత్తు పళ్ళాలు
సుఖ దుఃఖాలు సర్వ సాధారణ విషయాలు




ప్రతి మనిషి ఇప్పుడు
వెలుగు కోసం చూడాలి
కొత్త సూర్యోదయం కోసం వెతకాలి

మనం చూస్తున్న ఈ కోవిడ్ ఫ్లూ
గతంలో వందేళ్ల క్రితమే
మన పూర్వీకులు చూసారు

కాకపోతే వాళ్ళు ధైర్యం కోల్పోలేదు
మనం కూడా ధైర్యాన్ని కోల్పోగూడదు
ఈ విజయాల్ని మనం మర్చిపోకూడదు

గతాన్ని మళ్ళీ మళ్ళీ నెమరు వేసుకుంటూ...
కొత్త సవాళ్ళను ఎదుర్కొంటూ... ముందుకు కొనసాగాలి

కరోనా పేరుచెప్పి ప్రభుత్వం చేపట్టిన లాక్‌డౌన్‌వల్ల వలసకూలీలు చాలా ఇబ్బందిపడ్డారు. ఊళ్లో ఆవాసం లేక సొంతయిల్లుకు వెళ్ళలేక, చేతిలో చిల్లిగవ్వలేక, చేద్దామంటే పనిలేక వలసకూలీ

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Cheekatipai+Yuddham](http://kinige.com/book/Cheekatipai+Yuddham)**

* * *